# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 307 | శనివారం 29 జూన్ 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## కేసీఆర్ చేసిన తప్పులు

# మేం చేయం

### 4 రోజుల్లో రైతు రుణమాఫీపై మార్గదర్శకాలు..

**పంట రుణాల మాఫీకి రేషన్ కార్డు ప్రమాణికం కాదు..**


**కుటుంబాన్ని గుర్తించడం కోసం మాత్రమే.. పాస్ బుక్ ఆధారంగానే రుణ మాఫీ ఉంటుంది**

**రాష్ట్ర ఖజానాకు ఆర్థిక భారం ఉన్న సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం**

- కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై దృష్టి సారించాం
- "పీసీసీ రేసులో ఎవరైనా ఉండొచ్చు. సామాజిక న్యాయంలో భాగంగా
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీలు, మహిళలు ఇలా ఏ వర్గానికి చెందిన వారైనా ఉండొచ్చు
- గత ప్రభుత్వం హయాంలో బడ్జెట్ విషయంలో అలాంటి తప్పులు ఏమి చేయదు
- కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ వస్తుంది
- కాంగ్రెస్ బీఫామ్ మీద గెలిచిన వారికే మంత్రి పదవి : సీఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీ

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన తప్పులు, తాము చేయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణా రాష్ట్రానికి 7 లక్షల కోట్లకు పైగా అప్పులున్నాయని చెప్పారు. ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడారు. వాటి వడ్డీ ఏమాత్రం తగ్గినా ప్రతి ఏటా రూ.1000 కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదా అవుతుందని చెప్పారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పోస్టింగ్స్‌లో రూల్స్ బ్రేక్ చేయదలుచుకోలేదని అన్నారు. కొత్త పీసీసీ చీఫ్ నియామకం, సామాజిక సమీకరణాలు దృష్టిలో ఉంచుకుని హై కమాండ్ డిసైడ్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. "కాంగ్రెస్ బీ ఫామ్ మిద గెలిచిన వారికి మాత్రమే పదవులు వచ్చాయి. పీసీసీ చీఫ్‌గా రెండు ఎన్నికలు పూర్తి చేశా. జూలై 7 తో మూడేళ్లు పీసీసీ పూర్తి కానుంది. పీసీసీ , కేబినెట్ విస్తరణ నిర్ణయాలు ఒకే సారి ఫైనల్ అవుతాయి. తెలంగాణలో కరెంట్ కోతలు లేవు.. సరిపడ విద్యుత్‌ను కొంటున్నాం. పంట రుణాల మాఫీకి రూ. రెండు లక్షలు పరిమితం చేస్తాం. రేషన్ కార్డ్ కుటుంబ గుర్తింపు కోసం మాత్రమే. రుణమాఫీపై 4 రోజుల్లో మార్గ నిర్దేశాకాలు విడుదల చేస్తాం. రాష్ట్రంలో విద్యుత్ కొరతలు లేవు , కంపెనీలో మెయింటెనెన్స్ తప్ప. - మిగతా3లో



## ఆగని వలసలు..

- కాంగ్రెస్ పార్టీలోకి మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే..
- బీఆర్ఎస్‌కు షాక్‌లమీద షాక్‌లు
- తాజాగా కారు దిగి హస్తం గూటికి చేరుకున్నా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య..
- కాలె యాదయ్య చేరికతో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఆరుకు చేరింది
- బీఆర్ఎస్ఎల్పీ విలీనమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ

## భూకబ్జాలపై కన్నెర్ర!

**ఎక్కడ ఖాళీగా ఉందా అని ఎదురుచూసేవాడే. కనిపిస్తే క్షణాల్లో కబ్జా చేయడం.**

**ఈ కబ్జాలపై సీరియస్‌గా ఫోకస్ పెట్టిన సర్కార్**

**కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి మళ్లీ కోర్టులను ఆశ్రయిస్తున్న నిందితులు**

**ఇక మరికొందరు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటున్నారు.**



హైదరాబాద్

ప్రతి ఒక్కడి కన్ను సర్కార్ భూమిపైనే.. ఎక్కడ ఖాళీగా ఉందా అని ఎదురుచూసేవాడే. కనిపిస్తే క్షణాల్లో కబ్జా చేయడం. ఇది మనం రెగ్యులర్‌గా చూస్తునే ఉంటాం. మొన్నటి మియాపూర్ ఉదంతం కూడా సేమ్ ఇలాంటిదే.. అందుకే సర్కార్ ఈ కబ్జాలపై సీరియస్‌గా ఫోకస్ పెట్టింది. అలాంటివాటికి చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి.. ఇంతకీ ఏంటా విభాగం.. ఆ వింగ్ చేసే పని ఏంటి? కబ్జా. డైలీ కాకపోయినా.. వీక్లీ ఒకసారైనా మనం ఈ పదం పలకడమో.. వినడమో.. చూడటమో చేస్తాం.మరీ ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కబ్జాకు - మిగతా3లో

## దొంగల్ల కలిసెటోళ్ల గురించి బాధలేదు



- జంపింగ్ ఎమ్మెల్యేలపై కేసీఆర్ షాకింగ్ కామెంట్స్
- పార్టీని వీడి దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధలేదు..
- రాష్ట్రం సాధించిన మనకు గిదో లెక్కనా..?
- పార్టీయే నాయకులను తయారు చేస్తది తప్ప.. నాయకులు పార్టీని ప్రభావితం చేయలేరు.
- నాడైనా నేడైనా నాయకులను తయారు చేసుకున్నది పార్టీనే..
- కొన్ని సార్లు అబద్ధపు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోతారు
- మొన్నటి ఎన్నికల్లో అదే జరిగింది
- మనం ఏ హెూదాలో ఉన్న ప్రజల కోసం పని చేయాల్సిందే

ఎర్రవల్లి

బీఆర్ఎస్ పార్టీని వీడి దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధలేదు.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మనకు గిదో లెక్కనా..? అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం కూడా కొనసాగింది. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నుంచి వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒకరి తర్వాత మరొకరు వరుసగా అధికార కాంగ్రెస్ పార్టీలోకి జంపింగ్ చేస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. పార్టీ నుంచి పోయి - మిగతా3లో



## భారత విదేశాంగ కార్యదర్శిగా విక్రమ్ మిస్రీ..

- జూలై 15న బాధ్యతల స్వీకారం
- ఈ నియామకానికి కేంద్ర క్యాబినెట్ అప్పాయింట్‌మెంట్స్ కమిటీ ఆమోదం
- ప్రస్తుతం భారత విదేశాంగ కార్యదర్శిగా పనిచేస్తున్న వినయ్ క్వాట్రా

## గనులపై కిం కర్తవ్యం!

- గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ సర్కార్ ఒక్క మినరల్ బ్లాక్ ను కూడా వేలం వేయలేదన్న కేంద్ర గనుల శాఖ
- బొగ్గు గనుల వేలంపై పట్టుబడుతోన్న కేంద్రం
- తెలంగాణలో గనుల వేలంపై కేంద్రం ఘాటుగా స్పందన
- జూన్ 30 నాటికి కనీసం ఆరింటికయినా వేలం పూర్తి చేయాలని స్పష్టం
- పక్క కేంద్రం తీరును రాష్ట్ర కాంగ్రెస్ దుయ్యబడుతుండగా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది కేసీఆర్ తీరు.



హైదరాబాద్

బొగ్గు గనుల వేలంపై కేంద్రం పట్టుబడుతోంది తెలంగాణలో గనుల వేలంపై కేంద్రం ఘాటుగా స్పందించింది. గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ సర్కార్ ఒక్క మినరల్ బ్లాక్ ను కూడా వేలం వేయలేదని కేంద్ర గనుల శాఖ పేర్కొంది. అందుకే జూన్ 30 నాటికి కనీసం ఆరింటికయినా వేలం పూర్తి చేయాలని స్పష్టం చచేసింది. ఓ పక్క కేంద్రం తీరును రాష్ట్ర కాంగ్రెస్ దుయ్యబడుతుండగా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది కేసీఆర్ తీరు. అంతేకాదు బొగ్గు గనుల వేలం విషయంలో బీఆర్ఎస్ డబుల్ డ్రామాను ఇప్పుడు జనం గమనిస్తున్నారు. పదేళ్ల క్రితం అధికారంలోకి వచ్చీ రాగానే బీఆర్ఎస్ 80 మిలియన్ టన్నుల నిక్షేపాలు ఉన్న అది పెద్ద తాడిచెర్ల బొగ్గు గనిని - మిగతా3లో

# ఆప్ నిర్వాకంతో నీట మునిగిన ఢిల్లీ

భారీ వర్షాలతో దేశ రాజధాని ఢిల్లీ జలమయమైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నగర రోడ్లు నీటితో నిండిపోయాయి. వర్షాలతో ఢిల్లీ తల్లడిల్లడంపై బీజేపీ ఎంపీ కమల్జీ షెహ్రావత్ ఆప్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. తప్పుడు ఆరోపణలు గుప్పించడంలో బిజీగా మారిన ఆప్ ప్రభుత్వమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపించారు. మరోవైపు దేశ రాజధాని రోడ్లు జలమయం కావడంపై బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ స్పందిస్తూ కాలువలను శుభ్రం చేయాలని తాము గత రెండు నెలలుగా చెబుతున్నా ఢిల్లీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్వాకంతో కాలువలన్నీ మూసుకుపోయాయని, భారీ వర్షాలతో వరద ముంచెత్తిందని ఆరోపించారు. ఆప్ వైఫల్యానికి ఇది పరాకాష్టని విమర్శించారు. కాగా, దేశ రాజధాని ఢిల్లీలో కురిసిన భారీ వర్షాలు పలు ప్రాంతాలను ముంచెత్తాయి. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో రోడ్డుపై నిండిన నీటిలో బీజేపీ నేత బోటు




నడిపారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వంపై మండిపడ్డారు. భారీ వర్షాలకు తూర్పు ఢిల్లీలోని వినోద్ నగర్ ప్రాంతం జలమయమైంది. దీంతో స్థానికంగా నివసించే బీజేపీ కౌన్సిలర్ రవీందర్ సింగ్ నేగి వినూత్నంగా నిరసన తెలిపారు. గాలి బోటును వర్షం నీటిలో నడిపారు. ఆప్ ప్రభుత్వంపై రవీందర్ సింగ్ నేగి మండిపడ్డారు. ఢిల్లీలో అన్ని పీడబ్ల్యూడీ కాలువలు పొంగిపొర్లుతున్నాయని విమర్శించారు. మౌలిక సదుపాయాలు కుప్పకూలాయనడానికి ఇది నిదర్శనమని ఆరోపించారు. 'వర్షాకాలం ముందు కాలువలను శుభ్రం చేయలేదు. దీంతో వర్షం వల్ల నీటి ముంపునకు దారితీసింది. వినోద్ నగర్ మునిగిపోయింది' అని మీడియాతో అన్నారు. అయితే బీజేపీ కౌన్సిలర్ రవీందర్ సింగ్ నేగి వర్షం నీటితో నిండిన రోడ్డులో బోటింగ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. భారీ వర్షం కారణంగా ఢిల్లీ తడిసి ముద్దైంది. రోడ్లన్నీ పూర్తిగా జలమయమయ్యాయి. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆజాద్ మార్కెట్ అండర్ పాస్ వద్ద పలు లారీలు నీట మునిగాయి. నోయిడా, ఘజియాబాద్ ప్రాంతాల్లో కూడా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. దీంతో ఉదయం కార్యాలయాలకు వెళ్లే వారు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

# పోలీస్ కమిషనర్‌కు సమన్లు జారీ చేసిన లోక్‌సభ స్పీకర్

**న్యూఢిల్లీ :** ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నివాసంపై దాడి కేసు ఘటనలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం న్యూఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు సమన్లు జారీ చేశారు. గత రాత్రి ఒవైసీ నివాసంపై ఆగంతకులు దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లాను కలిసి ఒవైసీ వివరించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన్ని ఈ సందర్భంగా ఒవైసీ కోరినట్లు సమాచారం. అదీకాక అత్యంత భద్రత జోన్‌గా పరిగణించే ఈ ప్రాంతంలో దాడి జరిగింది. దాంతో ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ ఘటన జరిగిన వెంటనే.. ఫిర్యాదు రావడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం అక్కడ అతికించిన పోస్టర్లను తొలగించినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు భారత్ మాతాకీ జై అనని వారు దేశంలో ఎలా ఉంటారు. దేశ ఐక్యతకు వ్యతిరేకంగా ఉన్న రాజకీయ నాయకులతో పోరాడేందుకు యువతంతా ఏకమవ్వాలంటూ యువకుడు మాట్లాడిన వీడియో.. సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. నిన్న రాత్రి ఒవైసీ నివాసంపై ఆగంతకులు దాడి చేశారు. దాంతో ఆ వెంటనే ఒవైసీ ఎక్స్ వేదికగా స్పందించారు. తన



నివాసంపై దుండగులు దాడి చేసి నల్ల ఇంక్ చల్లారన్నారు. ఢిల్లీలోని తన నివాసాన్ని లక్ష్యంగా చేసుకుని ఎన్ని సార్లు దాడి జరిగిందో లెక్కలేదన్నారు. ఈ విషయంలో తామేమి చేయలేమని ఢిల్లీ పోలీసులు పేర్కొన్నారని స్పష్టం చేశారు. అయితే ఇది మీ పర్యవేక్షణలో జరుగుతుందని.. ఎంపీల భద్రతకు గ్యారంటీ ఉందా? లేదా? అంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పేర్లను తన ఎక్స్ ఖాతాకు ఒవైసీ ట్యాగ్ చేసి పోస్ట్ చశారు. అలాగే తన నివాసంపై దాడిని సావర్కర్ తరహా పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ఇంకు చల్లినా, రాళ్ల దాడి జరిగినా బయపడే ప్రసక్తే లేదని ఓవైసీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇటీవల లోక్‌సభలో ఎంపీల ప్రమాణం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ జై పాలస్తీనా అంటు తన ప్రమాణంలో పేర్కొన్నారు. దీనిపై బీజేపీ ఎంపీల నుంచే కాదు.. పలువురు కేంద్ర మంత్రుల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. దాంతో ప్రొటెం స్పీకర్ స్థానంలో ఉన్న రాధా మోహన్ సింగ్.. ఈ పదాన్నిరికార్డుల నుంచి తొలగించాలా లేదా అనే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. మరోవైపు ఒవైసీ వ్యాఖ్యలపై బీజేపీ నాయకురాలు నవనీత్ కౌర్.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. ఒవైసీ లోక్ సభ సభ్యత్వం రద్దు చేయాలని ఆ లేఖలో రాష్ట్రపతిని ఆమె కోరారు. ఈ తరహా డిమాండ్ పలు ప్రాంతాలను నుంచి వినిపిస్తున్న సంగతి తెలిసిందే.

## జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ విడుదల



భూ కుంభకోణం కేసులో అరెస్టయిన జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ శుక్రవారం రాంచీలోని బిర్సా ముండా జైలు నుంచి విడుదలయ్యారు. జార్ఖండ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో అయిదు నెలల జైలు జీవితం అనంతరం ఆయన బయటకువచ్చారు. భార్య కల్పనా సోరెన్ వెంటరాగా హేమంత్ సోరెన్ జైలు నుంచి బయటకు వస్తూ జేఎంఎం కార్యకర్తలు, అభిమానులకు అభివాదం చేశారు. ఇక భూ కుంభకోణం కేసులో జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌కు జార?ండ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని ఆయన భార్య కల్పనా సోరెన్ స్వాగతించారు. ఎన్నో నెలల తర్వాత సంతోషకరమైన రోజు ఎదురైందని హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆమె పేర్కొన్నారు. మరోవైపు హేమంత్ సోరెన్‌కు బెయిల్ లభించడంపై కాంగ్రెస్ నేత అంబా ప్రసాద్ స్పందిస్తూ సోరెన్ అమాయకుడని తమకు తెలుసని, ఆయన రాక తమ బృందానికి మరింత బలం ఇస్తుందని చెప్పారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ జార?ండ్ ప్రభుత్వం నిబ్బరంతో పనిచేసిందని పేర్కొన్నారు. జార?ండ్ ముఖ్యమంత్రిగా ఉన్న హేమంత్ సోరెన్‌ను భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జనవరి 31న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలకు సోరెన్ సమాధానం దాటవేస్తున్న క్రమంలో మనీలాండరింగ్ నియంత్రణ చట్టం(పీఎంఎల్ఏ) కింద ఆయన్ను కస్టడీలోకి తీసుకున్నారు. అప్పటి నుంచి జైల్లోనే ఉన్న ఆయన దాదాపు ఐదు నెలల తర్వాత ఇప్పుడు బెయిల్‌పై బయటకు వచ్చారు. కాగా, అరెస్ట్ అనంతరం సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో జార?ండ్ ముఖ్యమంత్రిగా చంపై సోరెన్ బాధ్యతలు చేపట్టారు.

# డీఆర్డీవో మరో ఘనత.. అభ్యాస్ ట్రయల్స్ విజయవంతం

**ఢిల్లీ:** డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ మెరుగైన బూస్టర్ కాన్ఫిగరేషన్‌తో హై-స్పీడ్ ఎక్స్‌పెండబుల్ ఏరియల్ టార్గెట్ 'అభ్యాస్' డెవలప్‌మెంటల్ ట్రయల్స్‌ను శుక్రవారం విజయవంతంగా పూర్తి చేసింది. ఒడిశా రాష్ట్రం చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో ఈ ట్రయల్స్ జరిగాయి. తాజా ట్రయల్‌తో మొత్తంగా 10 డెవలప్‌మెంటల్ ట్రయల్స్‌ను విజయవంతంగా నిర్వహించినట్లైంది. పరీక్షలో, ఈ విమానం సర్వైలెన్స్ టెలిమెట్రీ, రాడార్, ఎలక్ట్రో-ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్‌తో సహా వివిధ ట్రాకింగ్ సెన్సార్‌లను పరిశీలించారు. ఇది అందుబాటులోకి వస్తే భారత సాయుధ దళాల అవసరాలను తీరుస్తుంది.



**అభ్యాస్ ప్రత్యేకతలు..**

ఎయిర్ వెహికల్‌ని ట్విన్ అండర్-స్లంగ్ బూస్టర్‌ల నుండి ప్రారంభించారు. వాటి బూస్టర్‌లు సబ్‌సోనిక్ వేగంతో ప్రయాణించడంలో సహాయపడ్డాయి. ఈ ప్రక్రియ సెకనుకు 180 మీటర్ల వేగంతో జరుగుతుంది. అంటే ఒక సెకనులో అంత దూరాన్ని కవర్ చేస్తుందన్నమాట. దీన్ని ల్యాప్‌టాప్‌తో నియంత్రిస్తారు. ఇది గరిష్టంగా 5 కిలోమీటర్ల ఎత్తు వరకు ఎగరగలదు. కాబట్టి క్షిపణులను పరీక్షించవచ్చు. ఇది యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ వార్‌ఫేర్ ప్రాక్టీస్, సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులు, జామర్ ప్లాట్‌ఫారమ్, డికాయ్, పోస్ట్ లాంచ్ రికవరీ మోడ్ వంటి మిషన్‌లలో ఉపయోగపడుతుంది. అభ్యాస్‌ను బెంగళూరుకు చెందిన ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, ప్రొడక్షన్ ఏజెన్సీలు, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, లార్సెన్ అండ్ టర్బో సంస్థలు అభివృద్ధి చేశాయి. ఎగురుతున్న సమయంలో డేటాను కూడా రికార్డు చేసే ఫీచర్ ఇందులో ఉంది. బూస్టర్‌ను అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబొరేటరీ, నావిగేషన్ సిస్టమ్‌ను రీసెర్చ్ సెంటర్ ఇమారత్ రూపొందించారు. గుర్తింపు పొందిన ఏజెన్సీలతో, అభ్యాస్ ఉత్పత్తికి సిద్ధంగా ఉంది.'అభ్యాస్' ట్రయల్స్ విజయవంతం కావడంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. డీఆర్డీవో, సాయుధ దళాలను అభినందించారు.

# ఢిల్లీ వరదలపై బీజేపీ కౌన్సిలర్ వినూత్న నిరసన

**ఢిల్లీ:** ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు వినూత్నంగా నిరసన తెలపడం సహజమే. తాజాగా ఢిల్లీకి చెందిన ఓ బీజేపీ నేత అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. గత రెండు రోజులుగా దేశ రాజధానికి వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో రోడ్లపై మోకాళ్ల ఎత్తులో వర్షపు నీరు నిలిచింది. వరదలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. దీంతో బీజేపీ కౌన్సిలర్ రవీందర్ సింగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినూత్నంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. వరదల్లో ఓ చిన్న పడవ నడుపుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ రాజధానిలో సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని, కేజ్రీ సర్కార్ మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు."అన్ని మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. వర్షాకాలం ముందు వాటిని శుభ్రం చేయలేదు. ఒకవైపు వరదలు ముంచెత్తుతుంటే ఇంకోవైపు తాగు నీటి సమస్య తలెత్తుతోంది" అని రవీందర్ సింగ్ అన్నారు.



**భారీ వర్షాలు..**

ఢిల్లీ – ఎన్‌సీఆర్ పరిధిలో శుక్రవారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఢిల్లీ విమానాశ్రయ టెర్మినల్ – 1పైకప్పు కొంత భాగం కూలిపోయింది. ధౌలా కువాన్ ఫ్లైఓవర్ కింద నీరు నిలిచిన కారణంగా నరైనా నుండి మోతీ బాగ్, వైస్ వెర్సా వైపు ట్రాఫిక్ జామ్ అయింది. భారీ వర్షాల కారణంగా యశోభూమి ద్వారకా సెక్టార్ – 25 మెట్రో స్టేషన్ మూసేసినట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ తెలిపింది.

## వివాదాస్పదం.. ఎంపీని ఎత్తుకెళ్లి కార్లో కూర్చోబెట్టారు




ఢిల్లీ: ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల్లో ప్రగల్భాలు పలికే నేతల తీరు కొన్ని సందర్భాల్లో వివాదాస్పదమవుతోంది. తాజాగా దేశ రాజధానిలో ఓ ఎంపీ వ్యవహారంపై నెటిజన్లు మండిపడుతున్నారు. గత రెండు రోజులుగా ఢిల్లీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో సమాజ్ వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ ఢిల్లీలోని తన అధికారిక నివాసం లోధి ఎస్టేట్ ప్రాంతం వద్ద మోకాళ్ల లోతు కూడా లేని నీటిలో నడిచేందుకు ఇబ్బంది పడ్డారు. దీంతో సిబ్బంది ఆయన్ను మోసుకువెళ్లి కారులో కూర్చోబెట్టారు. ఇదే వివాదాస్పదమైంది. సామాన్యులు ఇదే నీటిలో నడుస్తూ కష్టాలు పడాలి, కానీ పాలకులు నీటిలో కాలు కూడా మోపరా? అని ఆయన తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. సదరు వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

**రోడ్లన్నీ జలమయం..**

వర్షాలకు ఢిల్లీ మంత్రి ఆతిశీ ఇల్లు కూడా నీటిలో మునిగిపోయింది. తన ఇంట్లో వస్తువులన్నీ పాడైపోయాయని కాంగ్రెస్ నేత శశిథరూర్ వెల్లడించారు. "నిద్రలేచేసరికి అన్ని గదులు నీటితో నిండిపోయాయి. కార్పెట్స్, ఫర్నిచర్ సహా నేలమీద ఉన్న సామాన్లన్నీ పాడైపోయాయి. డ్రైనేజీలు మూసుకుపోవడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేశారు" అని శశిథరూర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీకి చెందిన ఓ బీజేపీ(%దీబీ%) నేత అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. గత రెండు రోజులుగా దేశ రాజధానికి వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో రోడ్లపై మోకాళ్ల ఎత్తులో వర్షపు నీరు నిలిచింది. వరదలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. దీంతో బీజేపీ కౌన్సిలర్ రవీందర్ సింగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినూత్నంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. వరదల్లో ఓ చిన్న పడవ నడుపుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ రాజధానిలో సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని, కేజ్రీ సర్కార్ మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు."అన్ని మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. వర్షాకాలం ముందు వాటిని శుభ్రం చేయలేదు. ఒకవైపు వరదలు ముంచెత్తుతుంటే ఇంకోవైపు తాగు నీటి సమస్య తలెత్తుతోంది" అని రవీందర్ సింగ్ అన్నారు.

## భారత విదేశాంగ కార్యదర్శిగా విక్రమ్ మిస్రీ



ప్రస్తుతం భారత జాతీయ డిప్యూటీ భద్రతా సలహాదారుగా ఉన్న విక్రమ్ మిస్రీ ని భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా నియమించారు. ఈ నియామకానికి కేంద్ర క్యాబినెట్ అప్పాయింట్‌మెంట్స్ కమిటీ ఆమోదం తెలిపింది. జూలై 15న విక్రమ్ మిస్రీ విదేశాంగ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం భారత విదేశాంగ కార్యదర్శిగా పనిచేస్తున్న వినయ్ క్వాట్రా పదవీకాలం 2024 ఏప్రిల్ 30తో ముగిసింది. ఆయన పదవీకాలాన్ని ఏప్రిల్ 30 నుంచి జూలై 14 వరకు పొడిగిస్తూ కేంద్రం 2024 మార్చి 12 ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ఆయన జూలై 14 వరకు విదేశాంగ కార్యదర్శిగా కొనసాగనున్నారు. ఆ తర్వాత జూలై 15న మిస్రీ ఆయన నుంచి బాధ్యతలు తీసుకోనున్నారు.

## నీట్ అవకతవకలపై చర్చ జరగాలి



**ఢిల్లీ:** నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలఅంశంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టే ముందు ఈ అంశంపై లోతైన చర్చ జరగాలని కోరారు. "యువత ఆందోళన చెందుతున్నారు. వారికి ఏం జరుగుతుందో తెలియదు. విద్యార్థుల ఆందోళనలను తగ్గించడానికి పార్లమెంటులో అధికార, ప్రతిపక్షాలు చర్చించాలి. వారిలో భయాందోళనలు తొలగించాలి. ఇది యువతకు సంబంధించిన సమస్య కాబట్టి, ఈ సమస్యపై లోక్ సభలో గౌరవప్రదమైన చర్చ జరగాలని నేను ప్రధానిని కోరుతున్నారు. నీట్ పేపర్ లీకేజీపై చర్చ జరగాలని ఇప్పటికే ప్రతిపక్ష నేతలందరూ అంగీకరించారు. దేశ భవిష్యత్తు యువతది. వారికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలి" అని రాహుల్ కోరారు.

**పేపర్ లీకేజీ జరిగిందిలా..**

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (అండర్ గ్రాడ్యుయేట్) / నీట్-యూజీని మే 5న %చీూ% నిర్వహించింది. ఈ ప్రవేశ పరీక్షకు దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూన్ 4న ఫలితాలు ప్రకటించగా, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, ఇతర అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. 60కిపైగా విద్యార్థులకు ఫస్ట్ ర్యాంక్ రావడంతో ఆరోపణలు బలపడ్డాయి. దీంతో పరీక్షలను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ రద్దు చేసింది.

## ఆ హింసపై జేపీ నడ్డాకు నివేదిక సమర్పించిన బీజేపీ నిజనిర్ధారణ బృందం

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఆ రాష్ట్రంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై అధ్యయనం చేసేందుకు.. బీజేపీ నియమించిన (నిజనిర్ధారణ బృందం) తన నివేదికను సమర్పించింది. శుక్రవారం మధ్యాహ్నం ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ఈ టీమ్ తమ నివేదికను అందజేసింది. అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య పరస్పర దాడులు చోటుచేసుకున్నాయి. ఈ దాడులకు మీరే కారణమంటే, మీరే కారణమంటూ రెండు పార్టీలు పరస్పర ఆరోపణలు గుప్పించుకున్నాయి. ఈ క్రమంలో బీజేపీ హైకమాండ్ ఆ హింసాత్మక ఘటనలపై అధ్యయనం కోసం కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలో నిజనిర్ధారణ బృందాన్ని నియమించింది. పనిపూర్తిచేసిన బృందం ఇవాళ పార్టీకి తన నివేదికను సమర్పించింది.

# భూకబ్జాలపై కన్నెర్ర!

-మొదటిపేజీ తరువాయి

కాదేది అనర్హం అన్నట్టుగా ఉంది. ఖాళీ ప్లేస్ కనిపిస్తే అక్కడ రాత్రికి రాత్రే బోర్డులు పాతేయడం కామన్ అయింది. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి మళ్లీ నిందితులే కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఏళ్ల తరబడి కోర్టుల్లో ఆ కేసులు పెండింగ్ గా ఉంటున్నాయి. దాంతో ప్రభుత్వం ఆ స్థలాన్ని ఎందుకు వినియోగించుకోలేకపో తోంది. ఇక మరికొం దరు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటున్నారు. మొన్నటి మియాపూర్ ఉదంతమే అందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ పేదలకు భూములు పేరుతో ప్రభుత్వ ఆస్తిని కబ్జాకు పెట్టేశారు మళ్లీ పోలీసులు ఎంటరై వారిని అక్కడి నుంచి పంపించాల్సి వచ్చిం ది. మూడు నాలుగు రోజుల పాటు పోలీసులు అక్కడే పికెట్ ఏర్పాటు చేశారు. ఇలాంటి చర్యలతో ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుం ది. అందుకే సిటీతో పాటు శివారు ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సీనియర్ ఎఖూ అధికారి నేతృత్వంలో స్పెషల్ వింగ్ ఏర్పాటు కానుంది. ఆస్తుల పరిరక్షణ విభాగం పేరుతో ప్రత్యేక వింగ్ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపనుంది. సదరు అధికారి నేరుగా పురపాలకశాఖ కార్యదర్శికి లేదా సంబంధిత శాఖ మంత్రికి రిపోర్ట్ చేస్తారు. ఇందుకు సంబంధించిన జీవో త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. ఈ వింగ్‌కు ప్రభుత్వం కొన్ని ప్రత్యేక అధికారాలు ఇవ్వనుంది. ఎందుకంటే కబ్జాలపై రెవెన్యూ అధికారులు మానిటరింగ్ చేస్తున్నారు. కానీ ఇతరత్రా పనుల వల్ల పూర్తిస్థాయిలో దానిపై ఫోకస్ పెట్టడం లేదు. అదే ప్రత్యేక విభాగం ఏర్పాటు అయితే ఆ వింగ్ ఎప్పుడూ ఆ పని మీదే ఉంటుంది.కబ్జాలు చేసిన వారిపై క్రిమినల్ చర్యలకు సిఫారసు చేస్తారు. అలాంటి భూములను గుర్తించి రక్షిస్తారు ప్రస్తుతం గ్రేటర్ తో పాటు ఊఓఅం పరిధిలో భూముల ధరలు విపరీతంగా ఉన్నాయి. ఎకరం భూమి ధర వందల కోట్ల రూపాయలు పలుకుతుంది. ధరలు పెరగడంతో కబ్జాలు కూడా పెరుగుతున్నాయి. బడాబాబులు రాజకీయ పలుకు బడితో ఇప్పటికే సర్కారు భూములను కబ్జా చేశారు. ప్రభుత్వ భూమి పక్కనే ఉన్న ప్రైవేట్ ల్యాండ్ ను కొనుగోలు చేస్తారు. తర్వాత ఆ ప్రభుత్వ భూమికే సున్నం పెట్టాలని చూస్తారు. కింది స్థాయి రెవెన్యూ సిబ్బందితో మిలాఖతై రికార్డులను సైతం తారుమారు చేస్తా రు. కానీ ఇప్పుడు అవన్నీ కుదరవు. స్పెషల్ వింగ్ వారిపై ఉక్కుపాదం మోపనుంది. ప్రభుత్వ నిర్ణయంతో కబ్జాకోరులకు దడ మొదలైంది. ఇప్ప టికే కబ్జాల కు పాల్పడిన అక్రమార్కులకు గుబులు పట్టుకుంది. ఇన్నా ళ్లూ.. తమకున్న రాజకీయ పలుకుబడి, పరప తిని అడ్డం పెట్టు కున్నారు. ఇప్పుడు ప్రభుత్వం కూడా సీరియస్‌గా ఉంది. నేపథ్యంలో అధికారులు కూడా కఠినంగా వ్యవహరిం చనున్నారు. సో బీకేర్ ఫుల్.. ల్యాండ్ గ్రాబర్స్.

# కేసీఆర్ చేసిన తప్పులు మేం చేయం

-మొదటిపేజీ తరువాయి

ప్రతి ఏడాది జరిగే చెకింగ్ ప్రాసెస్ జరగకపోవడమే లేకనే రాష్ట్రంలో విద్యుత్ కోతలు. వాస్తవాలకు అనుగుణంగా మాత్రమే బడ్జెట్ ఉండాలని అధికారులకు స్పష్టంగా చెప్పాం. అంచనాలకు మించి ఊహాజనిత లెక్కలు వద్దని అధికారులను సూచించామని" సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఆర్టీసీ లాభాలతో నడుస్తున్నాయి..**

"గత ప్రభుత్వం హయాంలో బడ్జెట్ విషయంలో అలాంటి తప్పులు ఏమి చేయదు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ వస్తుంది. ఫ్రీ బస్ పథకం వల్ల తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ పెరిగింది. ప్రభుత్వం 300 కోట్లు చెల్లిస్తూ వస్తోంది.. ఆర్టీసీ నిర్వహణలో వచ్చే నష్టాలు తగ్గిపోయాయి. గత అప్పులతో సంబంధం లేకుండా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ లాభాలతో నడుస్తున్నాయి. రాష్ట్ర ఖజానాకు భారం ఉన్న సంక్షేమంపై దృష్టి పెడుతున్నా. రైతు రుణమాఫీ ప్రథమ లక్ష్యం. మిగిలిన అంశాలు పైన దృష్టి తర్వాత పెడతాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

మహిళలకు పీసీసీ ఇస్తే ఎలా ఉంటుంది.. రేవంత్ రెడ్డి అభిప్రాయమిదే

టీపీసీసీ పదవిని మహిళకు ఇస్తే ఎలా ఉంటుంది? ఇదే ప్రశ్నను ఓ విలేకరి సీఎం రేవంత్ రెడ్డి వద్ద ప్రస్తావించగా.. సీఎం ఆసక్తికర సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మహిళలకు పీసీసీ పదవి ఇస్తే బాగానే ఉంటుందని స్పష్టం చేశారు "పీసీసీ రేసులో ఎవరైనా ఉండొచ్చు. సామాజిక న్యాయంలో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీలు, మహిళలు ఇలా ఏ వర్గానికి చెందిన వారైనా ఉండొచ్చు. ఫిరాయింపులు అంతటా జరుగుతున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో ఎమ్మెల్యేలు ఫిరాయించారు. గతంలో నలుగురు టీడీపీ ఎంపీలను బీజేపీ చేర్చుకుంది. ఉచిత పథకాలను తప్పుపట్టడం సరికాదు. అవసరం ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందాలి. ప్రధాని మోదీ గడిచిన10 ఏళ్లలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు మాఫీ చేస్తే ప్రశ్నించే వారు లేరు. కానీ మహిళలు, రైతులు, పేదలకు రుణాలు మాఫీ చేయాలని చూస్తే తప్పుబడుతున్నారు" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు

**4 రోజుల్లో రైతు రుణమాఫీపై మార్గదర్శకాలు**

రైతు రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పంట రుణాల మాఫీకి రేషన్ కార్డు ప్రమాణికం కాదని.. కుటుంబాన్ని గుర్తించడం కోసం మాత్రమేనని పేర్కొన్నారు. పాస్ బుక్ ఆధారంగానే రుణ మాఫీ ఉంటుందని తెలిపారు. రూ.2లక్షల వరకు మాత్రమే రుణమాఫీ ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ఖజానాకు ఆర్థిక భారం ఉన్న సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు రుణమాఫీ తర్వాత రైతు బంధు ఇతర పథకాలపై దృష్టి పెడతామని వెల్లడించారు. పంట రుణాలు మాత్రమే మాఫీ అవుతాయి తప్ప. బంగారంపై తీసుకున్న రుణాల మాఫీ కాదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత లేదని.. పంపిణీలో మాత్రమే అంతరాయాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చేసరికి ప్రతి ఏడాది జరిగే నిర్వహణ పనులు జరగడం వల్లే అంతరాయం ఏర్పడిందని చెప్పారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండు రోజుల్లో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ బడ్జెట్ వాస్తవ అంచనాలకు అనుగుణంగా ఉండాలని అధికారులకు చెప్పానని అన్నారు.



అంచనాలకు మించి ఊహాజనిత లెక్కలకు మించి బడ్జెట్ ఉండకూడని అధికారులకు అదేశాలిచ్చానన్నారు. మండలాలు, రెవెన్యూ డివిజన్ విషయంలో కమిషన్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో చర్చించి బడ్జెట్ సమావేశాల తర్వాత కమిషన్ నియమిస్తామన్నారు. బీసీ కమిషన్ పదవీకాలం ఆగస్టుతో పూర్తవుతుందని.. కొత్త వారిని నియమించిన తర్వాత కుల గణన చేస్తామని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై దృష్టి సారించామని తెలిపారు. అన్ని శాఖలకు సంబంధించిన రాష్ట్ర మంత్రులు ఇప్పటికే కేంద్ర మంత్రులను ఒకసారి కలిశారని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌కు ముందే రాష్ట్రానికి కావాల్సిన అంశాలను కేంద్రం దృష్టిలో ఉంచి ఎక్కువ నిధులు పొందే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

**కాంగ్రెస్ బీఫామ్ మీద గెలిచిన వారికే మంత్రి పదవి : సీఎం రేవంత్ రెడ్డి**

మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్ష ఎంపికపై చర్చలు ప్రారంభమయ్యాయని సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై పార్టీ పెద్దలు సమాలోచనలు చేస్తున్నారని తెలిపారు. ఎవర్ని మంత్రివర్గంలోకి తీసుకోవాలి? ఎవరికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలనేది పార్టీ పెద్దలే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. పీసీసీ రేసులో ఎవరైనా ఉండొచ్చని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎంపికలో సామాజిక న్యాయం తప్పనిసరిగా ఉంటుందని అన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మహిళలు, ఈబీసీల్లో ఎవరినైనా పీసీసీ చీఫ్‌గా ఎంపిక చేయవచ్చని పేర్కొన్నారు. మహిళలకు కూడా పీసీసీ ఇస్తే ఎలా ఉంటుందన్న ప్రశ్నకు రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ఇస్తే బాగానే ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక కాంగ్రెస్ బీ ఫారం మీద గెలిచిన వారికే మంత్రి పదవుల్లో స్థానం ఉంటుందన్నారు. పార్టీ ఫిరాయింపులకు తెలంగాణ రాష్ట్రం ఒక్కటే ప్రత్యేకం కాదని ఆయన అన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనూ ఎమ్మెల్యేలు ఫిరాయించారని చెప్పారు. నలుగురు టీడీపీ రాజ్యసభ ఎంపీలతో ఏకంగా పార్టీనే.. బీజేపీ విలీనం చేసుకుందన్నారు. ఉచిత పథకాలను తప్పుపట్టడం సరికాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవసరం ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందాలి తప్ప.. సంపన్నులకు కాదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పదేళ్లలో రూ.16లక్షల కోట్లను కార్పొరేట్లకు మాఫీ చేస్తే ఎవరూ ప్రశ్నించరని.. మహిళలు, రైతులు, పేదలకు ఇస్తే మాత్రం తప్పుబడుతున్నారని అన్నారు.

**మార్పులు, చేర్పులు..!**

'కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన 'ధరణి'లో ఉన్న లోపాలు సరి చేసే పనిలో ఉన్నాము. ఆ తరవాత ఏ పేరు పెట్టినా నడుస్తుంది. కంప్యూటరైజ్ చేయాలా..? లేక మాన్యువల్ పద్ధతి పాటించాలా..? రెండే పద్ధతులు. ఏది చేయాలో అసెం బ్లీ ముందు పెట్టిన తర్వాతే నిర్ణయం ఉంటుంది. ఏ పాలసీ అయినా... ముందు అసెంబ్లీలో పెట్టి చర్చించిన తర్వాతే మార్పు చేర్పులతో తుది విధానం ప్రకటన చేస్తాము. ఐఏఎస్, ఐపీఎస్‌ల పోస్టింగ్స్‌లో రూల్స్ బ్రేక్ చేయం. కేసీఆర్ చేసిన తప్పులను మేం చెయ్యం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**కరెంట్ కోతలు, ఆర్టీసీపై..!**

'రాష్ట్రంలో విద్యుత్ కోత లేదు పంపిణీలో అంతరాయాలు మాత్రమే ఉన్నాయి. మేము అధికారంలోకి వచ్చే సరికి ప్రతి సంవత్సరం జరిగే నిర్వహణ పనులు జరగడం వల్ల అంతరాయం ఏర్పడింది. కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన రెండు రోజుల్లో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ఉంటాయి. తెలంగాణ బడ్జెట్ వాస్తవ అంచనాలకు అనుగుణంగా ఉండాలని అధికారులకు చెప్పాను. అంచనాలకు మించి ఊహాజనిత లెక్కలకు మించి బడ్జెట్ ఉండకూడని అధికారులకు అదేశాలిచ్చాం. బడ్జెట్ వ్యవహారంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు అనుసరించాల్సిన అవసరం లేదు. మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల రెవెన్యూ పెరిగింది. ఆర్టీసీకి ప్రతి నెలా 350 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లిస్తుంది. 30 శాతం నుంచి ఆక్యుపెన్సీ రేషియో 80 శాతానికి పెరిగింది. దీనివలన ఆర్టీసీకి నిర్వహణ నష్టాలు తగ్గాయి. గత అప్పులతో సంబందం లేకుండా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక లాభాలతో ఆర్టీసీ నడుస్తుంది. మహిళల ఉచిత రవాణా సదుపాయాన్ని ప్రభుత్వం ప్రతినెలా చెల్లిస్తోంది. దాని కారణంగానే.. ఆర్టీసీకి ఆదాయం పెరిగింది. మహిళలకు ఉచిత రవాణా సదుపాయం వల్ల టెంపుల్ టూరిజం పెరిగింది. అక్కడ జీఎస్టీ కూడా పెరిగింది' అని రేవంత్ చెప్పుకొచ్చారు.

**వాట్ నెక్స్ట్..?**

'రాష్ట్ర ఖజానాకు ఆర్థిక భారం ఉన్న సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. రైతు రుణమాఫీ తరువాత రైతు బంధు ఇతర పథకాల పై దృష్టి పెడతాం. మండలాలు రెవెన్యూ డివిజన్ విషయం లో కమీషన్ ఏర్పాటు చేస్తామని చెప్పాం. అసెంబ్లీలో చర్చించి బడ్జెట్ సమావేశాల తరువాత కమిషన్ నియమిస్తాం. బీసీ కమిషన్ పదవీకాలం ఆగస్టుతో పూర్తవుతుంది. కొత్త వారిని నియమించిన తరువాత కుల గణన చేస్తాం. కాళేశ్వరం సంబంధించిన వాస్తవాలు అసెంబ్లీ ముందుకు తెస్తాం. చర్చల తరువాత డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక, నిపుణుల సూచన మేరకు ముందుకు వెళతాం. రాష్ట్రం 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉంది. మరో లక్ష కోట్ల వరకు పెండింగ్ బిల్స్ ఉన్నాయి. నెలకు రూ. 7 వేల కోట్ల అప్పులు కడుతున్నాం. రాష్ట్రం విడిపోయినప్పుడు నెలకు 6500 కోట్లు కట్టేవారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ వడ్డీకి తీసుకున్న రుణాలు తక్కువ వడ్డీకి మార్చుకునే పనిలో ఉన్నాం. కేంద్రంతో సంప్రదింపులు చేస్తున్నాం. 7 నుంచి11 శాతం వడ్డీ వరకు రుణాలు తెచ్చారు. అవకాశం ఉన్నంత వరకు వడ్డీ తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నాం. ఒక శాతం వడ్డీ తగ్గినా నెలకు 700 కోట్ల భారం తగ్గుతుంది. కేంద్రంతో చర్చలు జరిపి రుణాలకు వడ్డీ తగ్గించే అంశం ఒక కొలిక్కి తీసుకొస్తాం. అవసరమైతే తక్కువ వడ్డీకి ఇచ్చే వారి నుంచి డబ్బు తీసుకుని ఎక్కువ వడ్డీకి డబ్బు తెచ్చిన అప్పులు తీర్చేస్తాం. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై దృష్టి సారించాం' అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**ప్రశ్నించరేం..?**

'అన్ని శాఖలకు సంబంధించిన మంత్రులు, కేంద్ర మంత్రులను ఇప్పటికే ఒకసారి కలిశారు. బడ్జెట్‌కు ముందే రాష్ట్రానికి కావాల్సిన అంశాలు కేంద్రం దృష్టిలో ఉంచి ఎక్కువ నిధులు పొందే ప్రయత్నం చేస్తున్నాం. ఉచిత పథకాలను తప్పుపట్టడం సరికాదు. అవసరం ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందాలి.

# గనులపై కిం కర్తవ్యం!

-మొదటిపేజీ తరువాయి

ఏఎంఆర్ అనే ఓ ఆంధ్రాకంపెనీకి 30 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చేశారు కేసీఆర్. సింగరేణికి అది కోలుకోలేని దెబ్బ తీసినట్లయింది. 2015లో అప్పటి మోదీ ప్రభుత్వం తెచ్చిన మినరల్స్ అండ్ మైన్స్ చట్ట సవరణకు పార్లమెంట్ లో బీఆర్ఎస్ మద్దతు కూడా ఇచ్చింది. గతేడాది కూడా కోయగూడెం, సత్తుపల్లి ఓసీపీలకు వేలం పెడితే సింగరేణిని నాటి బీఆర్ఎస్ సర్కార్ వేలంలో పాల్గొనకుండా చేయడంతో రెండు ప్రైవేటు కంపెనీలు వాటిని దక్కించుకున్నాయి. పైగా ఆ రెండు సంస్థలు కూడా గులాబీ బాస్ కు కావలసిన వారికే దక్కాయనే ఆరోపణలు ఉన్నాయి.నోటిఫై చేసిన 11 గనుల్లో కనీసం ఆరింటికైనా ఈ నెల 30వ తేదీలోగా వేలం ప్రక్రియను పూర్తి చేయాలని ఈ నెల 16న కేంద్ర గనుల శాఖ నుంచి రాష్ట్రానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంత తక్కువ డెడ్‌లైన్‌తో కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నదనే కోణం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆరాతీసింది. దీంతో కేసీఆర్ ప్రభుత్వ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కేంద్రం నుంచి వచ్చిన తాజా ఉత్తర్వుల అనంతరం వేలం ప్రక్రియను ఆపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవడంలేదంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో అప్పటి వాస్తవం వెలుగులోకి రావడం గమనార్హం. గనుల వేలానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, స్పష్టమైన నిర్ణయం తీసుకున్నదీ రాష్ట్ర ప్రభుత్వమే అనేది ఇప్పుడు కీలకంగా మారింది.అప్పట్లో కేసీఆర్ సర్కార్ కేంద్రంలోని మోదీ సర్కార్ కు అనుకూలంగా ఉన్నందునే ఇప్పుడు వేలం ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశిస్తూ డెడ్ లైన్ విధించాల్సి వచ్చిందని కాంగ్రెస్ చెబుతోంది. రాష్ట్రంలో విలువైన ఖనిజ సంపదను కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న సమయంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బయటపడడంతో దానికి ప్రత్యామ్నాయం ఏంటనేది ఇప్పుడు అధికారులకు సవాలుగా మారింది. బొగ్గు గనులతో పాటు తెలంగాణలోని ఖనిజ సంపదను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిందనే ఆరోపణలకు ఈ అంశాలు బలం చేకూరినట్లయింది. ఖనిజ సంపదను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టేందుకే అప్పట్లో కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నది బహిర్గతమైంది. వాస్తవాలు ఇలా ఉండగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం.. కొత్తగా ఇప్పుడే బొగ్గు గనులను వేలం వేస్తున్నట్లు, అందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నట్లు చేస్తున్న ట్వీట్లపై కార్మికులతో పాటుకార్మిక సంఘాల నేతలు మండిపడుతున్నారు. బొగ్గు గనులపై బీఆర్ఎస్ది డబుల్ గేమ్ అని ఫైర్ అవుతున్నారు.

## దొంగల్ల కలిసెటోళ్ల గురించి బాధలేదు..



-మొదటిపేజీ తరువాయి

దొంగల్లో కలుస్తున్న నాయకుల గురించి ఏమాత్రం ఆలోచించాల్సిన అవసరం లేదని, ఒకరు పోతే పదిమంది నాయకులను పార్టీ తీర్చిదిద్దుకుంటుందని కేసీఆర్ అన్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఒక లెక్కనే కాదని అన్నారు. సమైక్యవాదులతో కలబడి నిలబడి అత్యంత కష్టతరమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఈ పరిస్థితులు ఒక లెక్కనా అని అన్నారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో చేరుకోవాల్సిన మైలురాళ్లు ఇంకా చాలా మిగిలి ఉన్నాయని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, కలలను నెరవేర్చగలిగే అవగాహన మనకు మాత్రమే ఉందని అన్నారు. తెలంగాణ ఆత్మను అర్థం చేసుకుంటూ సమస్యల లోతును పట్టుకోగలిగి పరిష్కరించగలిగే సత్తా బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ధైర్య వచనాలు చెప్పారు. కోరుట్ల, జగిత్యాల నియోజక వర్గాల నుంచి వందలాదిగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. పలు సూచనలు చేశారు. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నాయకులు, ప్రజలతో సమావేశం కంటే ముందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, కోరుట్ల, హుజురాబాద్ ఎమ్మెల్యేలు డా. సంజయ్, కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్ రెడ్డి, జాజాల సురేందర్, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, ఎల్ రమణ, జగిత్యాల జడ్పీ చైర్మన్ వసంత సురేష్, పెద్దపెల్లి బీఆర్ఎస్ నేత ఉష తదితరులు పాల్గొన్నారు.

**మొన్నటి ఎన్నికల్లో ప్రజలు బోల్తాపడ్డారు**

కొన్ని కొన్ని సార్లు ప్రజాస్వామ్యంలో అబద్ధపు ప్రచారాలను నమ్మి ప్రజలు బోల్తాపడుతుంటారని, మొన్నటి ఎన్నికల్లో అదే జరిగిందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహపడొద్దతీ, అధికారం ఉంటేనే పనిచేస్తామంటే పద్ధతికాదని పార్టీ కేడర్‌కు హితబోధ చేశారు. ఏ హోదాలోవున్న కానీ ప్రజల కోసం పని చేయాల్సిందేనని, అంతిమ లక్ష్యం తెలంగాణ ప్రజల సంక్షేమం అభివృద్ధి మాత్రమేనని అన్నారు. ఇంకా నెరవేరాల్సిన ప్రజల కలలను బీఆర్ఎస్ మాత్రమే నెరవేరుస్తుందన్నారు.

**మొన్న జగిత్యాల నుంచి ఒకాయన పోయి దొంగలల్ల కలిసిండు**

"ఆనాడు ఉద్యమంలకు దిగినప్పుడు మనతో ఎవరున్నారు?. నాడైనా నేడైనా నాయకులను తయారు చేసుకునేది పార్టీనే. మొన్న జగిత్యాల నుంచి ఒకాయన పోయి దొంగలల్ల కలిసిండు. బాధ పడేదేమీలేదు. ఆయనను తయారుచేసింది పార్టీనే. అంతకన్నా మెరుగైన నాయకత్వాన్ని పార్టీ తయారుచేసుకుంటది" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కే. సంజయ్ కుమార్ ఒక పక్క డాక్టర్‌గా మరోపక్క ఎమ్మెల్యేగా ప్రజాసేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కేసీఆర్ అభినందించారు. కాగా ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బాల్క సుమన్,జీవన్ రెడ్డి, జాజాల సురేందర్, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, ఎల్ రమణ, జగిత్యాల జెడ్పీ చైర్మన్ వసంత సురేష్, పెద్దపెల్లి టీఆర్ఎస్ నేత ఉష తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ జిల్లా నేతలతోనూ భేటీ**

అంతకు ముందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై నాయకులతో చర్చించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, జీవన్ రెడ్డి, గంప గోవర్ధన్, జాజల సురేందర్, హన్మంత్ షిండే, తదితరులు పాల్గొన్నారు.

## ఆగని వలసలు..



బీఆర్ఎస్‌కు షాక్‌లమీద షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య.. కారు దిగి హస్తం గూటికి చేరుకున్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్? తీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాలే యాదయ్య. ఆయనతోపాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గం నుంచి యాదయ్య మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో కాంగ్రెస్ తరపున గెలిచిన ఆయన.. ఆ తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరారు. 2018 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన యాదయ్య.. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 268 ఓట్ల తేడాతో బయటపడ్డారు. కాలె యాదయ్య చేరికతో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఆరుకు చేరింది. దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ ఇప్పటికే బీఆర్ఎస్‌కు బై చెప్పి కాంగ్రెస్‌లో చేరిపోయారు. చేరికలపై సొంత పార్టీ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. %్రాజజ% చీఫ్, ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి తగ్గేదేలే అంటున్నారు. ఈ జంపింగ్స్ ఇక్కడితో ఆగవని చెప్పకనే చెప్పేశారు. ఫస్ట్ సీజన్‌లో ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న రేవంత్‌రెడ్డి.. తాజాగా సెకండ్ సీజన్‌ను పోచారం శ్రీనివాస్‌రెడ్డితో స్టార్ట్ చేశారు. ఓవైపు పాలనలో స్పీడు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి.. అటు టీపీసీసీ అధ్యక్షుడిగా ఆపరేషన్ ఆకర్ష్ ప్రక్రియలో కూడా అదే దూకుడు కనబరుస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 39 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుని ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్ పార్టీ.. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం ఖాతా కూడా తెరవకుండా పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇటీవలే పార్టీ నేతలతో సమావేశమైన కేసీఆర్.. భవిష్యత్తుపై వారికి భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. కానీ ఆ పార్టీ నుంచి మాత్రం వలసలు ఆగడం లేదు. సగం మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. తమ పార్టీలో చేరుతారని చెబుతున్నారు కాంగ్రెస్ నేతలు. మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ విలీనమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అందులో భాగంగానే వరుసగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. అధికారపార్టీ అనుకున్నట్టుగా 25 మంది ఎమ్మెల్యేలు చేరితే.. టెక్నికల్‌గా బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అయినట్టే లెక్క. మరోవైపు ఈ వరుస పరిణామాలతో కౌంటర్ ఎలా ఇవ్వాలో తెలియక గులాబీ పార్టీ ఉక్కిరిబిక్కిరవుతోంది.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా నిస్తుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శు క్రవారం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని 86 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు మండలంలోని తోషం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. గ్రామంలో గల సవారీ బంగ్లాను దర్శించుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో నూతనంగా నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆడపిల్లల పెళ్లిలు భారం కాకూడదనే ఉద్దేశంతో తెలంగాణ మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి ఆరులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించారన్నారు. సంక్షేమ పథకాల కొనసాగింపులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చి పేద ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేంద్రీ జ్ఞాను, జెడ్పిటిసి పతంగే బ్రహ్మానంద్, ఎమ్మార్వో కవితరెడ్డి, ఎంపీడీవో హైమద్, పిఎస్సిఎస్ చైర్మన్ సంజు ముండే, కోఆప్షన్ మెంబర్ షేక్ జమీర్ నాయకులు తిరుమల్ గౌడ్, జాదవ్ రమేష్, జాదవ్ భీంరావ్, తెలంగే మాధవ్, ఇమ్రాన్ ఖాన్, అర్షద్ ఖురేషీ, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# నూలి పుగురుల నిర్మూలన మాత్రల పంపిణీ




**వాస్తవ నేస్తం,కోటగిరి:** జాతీయ నూలి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కోటగిరి,పోతంగల్ మండలం లోని అన్ని గ్రామాలలో పాఠశాలలో, అంగన్వాడీ సెంటర్స్, కళాశాల యందు మరియు ప్రైవేట్ పాఠశాలలు ఆల్బెండాజోలు మాత్రలు 9894 విద్యార్థులకు, చిన్న పిల్లలకు అందచేయటం జరిగింది అని ఆరోగ్య విస్తరణ అధికారి తెలియ చేశారు,మాప్ అప్ డే రోజు కావున ఈ రోజు 1498 మంది పిల్లలకు అందచేయటం జరిగింది ఈ కార్యక్రమం ద్వారా పిల్లలో జ్ఞాపక శక్తి మెరుగు పరచటానికి, చురుకుధనం పెపొందించటానికి, రక్తహీనత నివారించటానికి, పోషణ లోపనివారణకు ఉపయోగపడును,ఈ మాత్రలు ఇప్పటి వరకు మొత్తం 11392 మంది విద్యార్థులకు చిన్న పిల్లలకు ఈ మాత్రలు అందచేయటం జరిగింది ఉమ్మడి కోటగిరి మండలం నందు 87 % పిల్లలకు ఈ మాత్రలు అందచేయటం జరిగింది ఇంకా ఇప్పటికి ఎవరైనా చిన్న పిల్లలు, విద్యార్థులు వేసుకోక పోయిన సమీపంలో గల ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్వాడీ కేంద్రం లేదా ఆశల దగ్గర కూడ ఈ మాత్రలు లభించును కావున ప్రజలు ఈ అవకాశం వినియోగించు కోవాలని ఆరోగ్య విస్తరణ అధికారి కోరారు మీ పిల్లలలో ఆరోగ్య సమస్యలు నివారణకు ఈ మాత్రలు చాలా ఉపయోగ పడునని తెలియ చేశారు ఈ మాత్రల యొక్క పంపిణి వలన ఆరోగ్య సమస్యలతో పాఠశాల యందు విద్యార్థులు హాజరు తక్కువగా ఉండేది ఈ మాత్రల పంపిణి ద్వారా 20% శాతం ఉన్న గైర్హాజర్ 4% శాతానికి తగ్గించటం జరిగింది అని ఆరోగ్య విస్తరణ అధికారి తెలియ చేశారు. ఈ మాత్రల వలన విద్యార్థులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడును, మైదానం ఇతర స్థాలలో ఆటలు ఆడినప్పుడు చేతులు శుభ్రంగా కడుగుకోవాలని, విద్యార్థులు తప్పకుండ పాదరక్షలు ధరించాలని తెలియ చేశారు అప్పుడే విద్యార్థులలో నూలి పురుగులు నివారించావచ్చని తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





**మంచి వాతావరణంలో పిల్లలకు విద్యా బోధనా అందించాలి**

**జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** విద్యార్థుల మంచి భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. శుక్రవారం మున్సిపాలి టీ పరిధిలోని బంగారి గూడ మండల ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం, రామాయి మండల ప్రాథమిక పాఠశాల లను జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డేలో భాగంగా బంగారి గూడ కాలనీలో పర్యటించి కాలనీ సమస్యల పై ఆరాతీశారు. ఇంటింటికి వెళ్లి పరిసరాలను దగ్గరుండి పరిశీలించారు. వర్షాకాలం సందర్భంగా పరిస రాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నా రు. అనంతరం బంగారి గూడ ఉర్దూ మండల ప్రాథమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశిలించి, విద్యార్థులతో పాఠాలు చదివించి, బోర్డ్ పై వ్రాయించారు. విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించి, వారి నైపుణ్యాన్ని వెలికి తీయాలని, వారి భవిష్యత్తు ను తీర్చిదిద్దడంలో బాధ్యతగా వ్యవహరించాలని, బోధన సరిగా లేదని, చదవడం వ్రాయడంలో శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం రామాయి మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం ను పరిశీలించి నాణ్యతతో కూడిన ఆహారం అందించాలనీ ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా వినియోగించాలని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఖమర్ హైదర్, మండల విద్యాధికారి తహసిల్దార్, పాఠశాలల ప్రదానోపాద్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## మత్తుకు యువత దూరంగా ఉండాలి:మంత్రి జూపల్లి

**హైదరాబాద్ :** అంతర్జాతీయ మారక ద్రవ్యాల దురాలవాటు – అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శిల్ప కళా వేదికలో మత్తుకు యువత దూరంగా ఉండాలి డ్రగ్ రహిత తెలంగాణా అనే నినాదం తో పోలీస్ శాఖా ఆద్వర్యంలో బాలికలు నృత్య ప్రదర్శన సభికులన్దరిని ఆకట్టుకుంది ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత యువత మాదకద్రవ్యాల మత్తులో తమ విలువైన బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. కాబట్టి యువత ఈ విషయాలలో ఎంతో జాగ్రత్తగా వహించి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని హెచ్చరించారు. మానవ ద్రవ్యాల దురలవాట్ల పై చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనను మంత్రి అభినందించారు.

## వైసీపీకి పునర్విభజన... టెన్షన్

**తిరుపతి :** ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణ పరాజయం తప్పలేదు. మున్ముందు ఆ పార్టీ ఎన్నో సంక్షోభాలను అధిగమించాల్సి ఉంటుంది. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనను టిడిపి కూటమి సర్కార్ పునః సమీక్షించే అవకాశం ఉంది. ప్రతి నిర్ణయంలో లోపాలు వెతికే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా మద్యం వంటి భారీ కుంభకోణంలో జగన్ తో పాటు కీలక నేతల పాత్రను టిడిపి సర్కార్ బయట పెట్టే అవకాశం ఉంది. మద్యం తయారీ, సరఫరా, అమ్మకాలు వంటి అంశాల్లో భారీ లోపాలు ఉన్నాయి. అయితే ఒక్క కేసులతోనే కాదు.. వైసిపి నిర్వీర్యమయ్యే ఏ చిన్న అవకాశాన్ని చంద్రబాబు విడిచిపెట్టారు. అది జగన్ కు కూడా తెలుసు. కేంద్ర ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా లభించనుండడంతో చంద్రబాబు తన బుర్రకు పదును పెడతారు. అయితే అన్నింటికీ మించి నియోజకవర్గాల పునర్విభజన వైసీపీ నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.చివరిసారిగా 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. 2006లో ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. అప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ గవర్నమెంట్ పాలన సాగిస్తోంది. ఆ సమయంలోనే టిడిపి కీలక నేతల నియోజకవర్గాల రిజర్వేషన్లు పూర్తిగా మారిపోయాయి. తెలుగుదేశం పార్టీకి గట్టిపట్టున్న నియోజకవర్గాల్లో చీలిక తెచ్చి విడగొట్టారు. టిడిపికి బలం లేకుండా చేయడంలో సక్సెస్ అయ్యారు.

## ప్రజా ప్రతినిధులకు కూడా సమాచారం ఇవ్వరా..?

**చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సమాచారం ఇవ్వలేదని ప్రజా ప్రతినిధుల, నాయకుల నిరసన**



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం యొక్క సమాచారం ప్రజా ప్రతినిధులకు కూడా ఇవ్వరా..? అని గుడిహత్నూర్ 2వ ఎంపీటీసీ కోవ తులసి కి తహసిల్దార్ కవిత రెడ్డి సమాచారం ఇవ్వలేదని జడ్పిటిసి పతంగే బ్రహ్మానంద్, వైస్ ఎంపీపీ నాగర్గోజే భరత్ లు బీజేపీ నాయకులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. చెక్కులపార చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముందస్తుగా ఎంపీటీసీకి ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఎమ్మార్వో కవిత రెడ్డి ని జెడ్పిటిసి పతంగే బ్రహ్మానంద్ ప్రశ్నించారు. అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బీజేపీ నాయకులను సముదాయించి ఇలాంటి విషయం మరోసారి పునరావృతం అయితే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే తహసిల్దార్ ను హెచ్చరించారు.

## పారిపోయిన గిరిధర్ను ప్రజలు ఎప్పటికీ క్షమించరు

**హైదరాబాద్ :** జూన్ 4న దండకారణ్య స్పెషల్ జనరల్ కమిటీ సభ్యుడు మరియు వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో సభ్యుడు గిరిధర్ మరియు అతని భార్య సౌత్ గడ్చిరోలి డివిజన్ కమిటీ కార్యదర్శి సంగీత పార్టీ నుండి సమాచారం లేకుండా పారిపోయి గడ్చిరోలి జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. గిరిధర్ పార్టీకి రాసిన లేఖలో.. నేటి పరిస్థితుల్లో నేను ఉద్యమాన్ని నడిపించలేకపోతున్నానని రాశారు. దీంతో గత 28 ఏళ్లుగా గడ్చిరోలిలో విప్లవోద్యమంలో పాల్గొంటూనే దశలవారీగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చేరుకున్నాం.. పోలీసుల ఎదుట లొంగిపోవాలని నిర్ణయించుకున్నాం. సంగీత గత 23 సంవత్సరాలుగా విప్లవోద్యమంలో పలు బాధ్యతలు నిర్వహిస్తూ డివిజన్ కమిటీ కార్యదర్శిగా ఎదిగారు. అయితే ఇప్పుడు వారిద్దరూ తమ విప్లవ జీవితాన్ని విడిచిపెట్టి, ఇబ్బందులకు భయపడి పారిపోయి, తమ స్వార్థం కోసం, తమ స్వార్థం కోసం ప్రజలకు మరియు పార్టీకి ద్రోహం చేయడం చాలా ఖండించదగినది. వారిద్దరి ప్రజావ్యతిరేక మరియు పార్టీ వ్యతిరేక చర్యను ఖండిస్తూ, అలాంటి పరారీలో ఉన్న వ్యక్తిని ఎప్పటికీ క్షమించవద్దని మా పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో ప్రజలను అభ్యర్థిస్తోంది. ఈ రోజు వారిద్దరూ గడ్చిరోలి జిల్లా విప్లవ చరిత్రలో చెత్తబుట్టలో పడేసిన ఎందరో పరారీలో చేరారు. గడ్చిరోలి జిల్లా విప్లవ చరిత్రలో 1980 నుంచి ఇప్పటి వరకు వందలాది మంది ప్రజల కోసం తమ రక్తాన్ని ధారపోసి తమ విలువైన ప్రాణాలను అర్పించారు. కామ్రేడ్ పెద్ది శంకర్ నుండి కామ్రేడ్లు జోగన్న, మలేష్, వినయ్, బసు వరకు ఎందరో యోధులు తమ రక్తంతో తమ ధైర్యాన్ని ప్రదర్శించి గడ్చిరోలి విప్లవ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని జోడిస్తున్నారు. విప్లవోద్యమంలో ఎన్నో ఒడిదుడుకులు, కష్టకాలాలను ఎదుర్కొని చివరి శ్వాస వరకు ప్రజల కోసం, ప్రజల కోసం పనిచేశారు. ఈ వ్యక్తులు ప్రజల ప్రేమ మరియు విశ్వాసాన్ని గెలుచుకున్నారు. విప్లవోద్యమంలో మన విప్లవ కార్యకర్తలే కాకుండా గ్రామాల నుంచి ప్రజాసంఘాల కార్యకర్తల నుంచి ప్రజల వరకు ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసి పార్టీ కేడర్కు, జిల్లాకు చెందిన కొత్త సైనికులకు ఆదర్శప్రాయమైన బాటలు వేశారు. జిల్లా కొత్త చరిత్ర సృష్టిస్తోంది. మరోవైపు, శత్రువుల అణచివేతకు, ఊచకోతకు భయపడిన కొందరు వ్యక్తులు త్యాగ స్ఫూర్తితో పోలీసుల ముందు లొంగిపోతున్నారు. అయితే ఇలాంటి వారిని చరిత్ర ఎప్పటికీ క్షమించదు. ఈ పాతికేళ్ల వ్యవస్థను మార్చి దోపిడీ రహిత సమాజాన్ని స్థాపించాలంటే విప్లవం లేకుండా మార్పు అసాధ్యం. బలమైన మరియు దోచుకుంటున్న రాష్ట్ర యంత్రాంగానికి వ్యతిరేకంగా పోరాడడం ద్వారా కొత్త క్రమాన్ని స్థాపించడానికి కొనసాగుతున్న గొప్ప విప్లవం అనేక అసమాన త్యాగాలను కోరుతుంది. వాటి నుంచి వెనక్కు తగ్గితే వ్యవస్థ ఎప్పటికీ మారదు. గిరిధర్ 1996లో విప్లవోద్యమంలో చేరి పలు బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నత స్థాయికి చేరుకున్నారు. విప్లవోద్యమం పట్ల సానుభూతితో, దానికి మద్దతుగా, మిత్రాజన్ పార్టీని నమ్ముకుని జిల్లాలోని సామాన్య ప్రజలతో పాటు చాలా మంది గిరిధర్తో పరిచయం ఏర్పడింది. ప్రజలు విప్లవం కోసం వారు చేయగలిగినదంతా చేసారు మరియు చేస్తున్నారు. ఈ సుదీర్ఘ కాలంలో చాలా మంది దుష్టశక్తుల బారిన పడ్డారు. ఈ ప్రజలందరూ అనేక సమస్యలను ఎదుర్కొన్నారు మరియు ఎదుర్కొంటున్నారు. పోలీసుల దౌర్జన్యానికి కొందరు ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారు. ఆ ప్రజలందరి త్యాగం, సహకారం వల్లనే జిల్లా విప్లవోద్యమం ముందుకు సాగుతోంది. కానీ మధ్యమధ్యలో గిరిధర్ లాంటి పరారీలో ఉన్న ద్రోహం వల్ల విప్లవోద్యమం చాలా సమస్యలను ఎదుర్కొంటోంది. కష్టమైన మరియు పొడవైన మార్గం గుర్రం యొక్క బలాన్ని పరీక్షిస్తుంది. అదేవిధంగా, దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ప్రతి విప్లవకారుడిని పరీక్షిస్తుంది. ఈ పరీక్షలో దృఢంగా మరియు నిజాయితీగా ఉండేవారు కష్టాలను నిర్భయంగా ఎదుర్కొంటారు. విప్లవాన్ని విజయవంతం చేసేవారు వీరే. నేడు, పరారీలో ఉన్న గిరిధర్ ను ప్రజలు క్షమించరని మావోయిస్టు పార్టీ పేర్కొంది.

## హెచ్‌సియులో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులు, అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి

**ఖమ్మం:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్.సి.యు.) లో ఎస్ఎఫ్ఐ నాయ కులపై అక్రమంగా పెట్టిన కేసులను, విధించిన సస్పెన్షన్ తక్షణమే ఎత్తివేయాలని, వైస్ – ఛాన్సలర్ నియంతృత్వ పోకడలతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని తక్షణమే వి.సి. తీసుకున్న నిర్ణయ వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ అధ్యక్షతన జరిగిన నిరసన సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడుతూ విద్యార్థులు హక్కులు తెలియజేయడానికి విద్యార్థులు ఎన్నుకున్న యూనివర్శిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు అతీక్ అహ్మద్, మరియు ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపా జార్జ్ వీరితో పాటు మరో 08 మంది విద్యార్థులు 6 నెలలు సస్పెన్షన్, పదివేల రూపాయలు ఫైన్ విధించడం అడ్మిన్ చర్యలు విద్యార్థుల చదువులకు నష్టం కల్గించే చర్యలు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. సస్పెన్షన్ చేసిన విద్యార్థులు అట్టడుగున ఉన్న నిరుపేద సామాజిక నేపథ్యం ఉన్న కుటుంబాల నుండి వచ్చిన వారని ,విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న విద్యార్థులను సస్పెన్షన్ చేయడం కాకుండా, వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఈ యూనివర్శిటీలో 8 యేండ్లు క్రితం రోహిత్ వేముల కూడా ఇదే రకంగా సస్పెన్షన్ గురి చేసి హత్య చేసిందని తెలిపారు. తక్షణమే విద్యార్థులపై విధించిన సస్పెన్షన్ రద్దు చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని, ఛలో హెచ్.సి.యు. కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ మాట్లడుతూ హైదరాబాద్ యూనివర్శిటీ విద్యార్థి నాయకులపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేసి న్యాయం చేయాలని, వారికి మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com